

# చెప్పులు

సాక్షి

దారిద్ర్యానికి చెప్పులు తెగిపోవడానికి నా జీవితంలో విడదీయరాని సంబంధం ఉంది. జేబులో చిల్లగవ్వ లేకుండా పోయిన రోజున చెప్పులు ఠక్కున తెగిపోయేవి. అలా తెగిపోయిన చెప్పుల్ని ఒదల్లేక యీడ్చుకుంటూ తిరిగేవాణ్ణి. ఆ పరిస్థితి చాలా దుర్భరంగా ఉండేది. ఎవరైనా ఎరిగిన వారు కనిపించి "ఏం ఓయి, కాఫీ తాగుదాం పద" అని భుజం మీద చేయివేస్తే, లోపల కాఫీ తాగాలన్న కోరిక ఎంత బలంగా ఉన్నా "ఒద్దొద్దు... ఒద్దు" అని కంగారు పడేవాణ్ణి.

జేబులో పచ్చనోట్లు మాత్రమే ఉండి, చిల్లరలేక అవస్థపడుతున్నట్లుగా, నీ దగ్గర ఏమైనా చేంజ్ ఉందా? అని అడిగేవాణ్ణి.

నా స్నేహితులు కూడా నాలాంటి వాళ్ళే అయి వుంటం వల్ల జేబుల్లో లక్షలు పెట్టుకుని తిరుగుతున్నట్లు నటిస్తూ జేబులు తడుముకొని "చిల్లర లేదోయి" అని అపాలజిటిక్‌గా సమాధానం చెప్పేవారు.

ఒక్కొక్కసారి ఎలాగైనా సరే కాస్తోకూస్తో అప్పు సంపాదించి చెప్పులు కుట్టించుకుని దారిద్ర్యాన్నించి బయటపడాలన్న పట్టుదలతో నీ దగ్గర చిల్లర ఎంత "ఉంది, అంతయివ్వు" అనే వాణ్ణి. అప్పుడు నన్ను పలకరించినవాళ్ళు నన్నుఎందుకు పలకరించామానని చింతించేవాళ్ళు. ఎలాగైనా నా నుంచి తప్పించుకుపోవాలని చూసేవారు. విధిలేక తప్పనిసరై ఓ పావలానో, అర్ధో చేతిలోపెట్టి "యింతే ఉందోయి" అనేవారు. అలా సంపాదించిన డబ్బుల్తో చెప్పులు బాగుచేయించుకోవడం కుదిరేది కాదు. అందుచేత చెప్పులు కుట్టేవాడి దగ్గరికి వెళ్ళి" ఈ ఉంగరానికి ఒక మేకు కొట్టి పెట్టమని నా దగ్గర ఉన్న డబ్బులు చేతిలో పెట్టేవాణ్ణి.

చెప్పులోకి మేకు మెత్తగా దిగేది. చెప్ప అరిగిపోయి ఉండటం వలన ఏ గచ్చుమీదో నడుస్తున్నప్పుడు మేకు పైకి లేచేది. అది కాలుకు గుచ్చుకొని నానా అవస్థ పెట్టేది. కాళ్ళకి ముళ్ళూ, రాళ్ళూ గుచ్చుకోకుండా కాపాడాల్సిన చెప్పులే నాకు గుది బండల్లా తయారయ్యేవి.

మా చిన్నతనంలో చదువు ఎగ్గొట్టి అల్లరిచేసే పిల్లల కాళ్ళకి పెద్దబండరాళ్ళని కట్టి బెత్తంతో బాదుతూ పంతుళ్ళు ఊరంతా నడిపించేవాళ్ళు. అది చాలా అవమానంగా తలచి పిల్లలు దీనంగా నడుస్తుండేవాళ్ళు. తాము అనుభవిస్తున్న బాధ కంటే, తాము చేసిన తప్పు అందరికీ తెలిసిపోయిందన్న బాధవాళ్ళని పీడించేది. అలాగే తెగిన చెప్పులు నా దారిద్ర్యాన్ని ఊరందరికీ కథలు కథలుగా చాటి చెబుతాయేమోనని భయపడేవాణ్ణి. అనుకోకుండా ప్రతిక్షణం నా దృష్టి చెప్పుల మీద పడేది. ఎదురుపడ్డ ప్రతివాళ్ళూ వాటినే చూస్తున్నట్లు ఫీలయ్యేవాణ్ణి. ఒక్కొక్కసారి చెప్పులే వాళ్ళని పలకరించేవి. రోడ్డుమీద "గీ" మని చప్పుడు చేస్తున్నట్లుగా ఏడ్చేవి.

"ఏమైంది " అని అడగ్గానే "చూడండి" యీ మనిషి ఎన్ని అవస్థలు పడుతున్నాడు" అని మొదలుపెట్టేవి.

"అబ్బెబ్బె.. ఏమీ లేదు. నేను కష్టపడ్డమేమిటి? యివాళ బ్యాంక్‌కి వెళ్ళలేక ఈ చెప్పుల్ని మోసుకు తిరుగుతున్నాను?" అని కంగారు పడేవాణ్ణి.

"పచ్చి అబద్ధం. కావాలంటే చూడండి, ఇతను వారం రోజుల్నించి కడుపులో ఆకల్ని దాచుకున్నాడు. గుండెల్లో అగ్నిపర్వతాన్ని దాచుకున్నాడు. ఏ క్షణమైతే వర్షం పడుతుందో, ఆ క్షణం ఇతని గుండెల్లోని అగ్నిపర్వతం బద్దలౌతుంది. అప్పుడు గుండెల్లో మరుగుతున్న లావా కన్నీరై ప్రవహిస్తుంది" అని చెప్పేవి.

"మేం వర్షంలో కన్నీళ్ళు చూడలేం" అని నా భుజం మీద చేయి వేసి "బాగున్నావు కదూ" అంటూ వెళ్ళి పోయేవారు. అప్పుడు నా కళ్ళల్లో మబ్బులు కమ్మేవి.

చెప్పకు కొట్టిన మేకు నెమ్మదిగా నా పాదాన్ని గాయపర్చేది. మేకు గుచ్చుకున్నప్పుడల్లా నా ప్రాణాలు ఎవరో తోడేస్తున్నట్లుండేది. "అమ్మా" అంటూ వాలో నేను మూల్గేవాణ్ణి.

తెగిన చెప్పుతో నడుస్తున్నప్పుడు నా నడకలో తేడా ఉండేది. ఒక్కొక్కసారి (బచ్చాలు) తొక్కుడు బిళ్ళ ఆడుతున్నట్లు గెంటాల్సి వచ్చేది.

కొన్నిసార్లు చచ్చుబడ్డ కాలు యీడ్చుకు తిరుగుతున్న వాళ్ళా నడిచేవాణ్ణి. మరికొన్నిసార్లు తెగిన ఉంగరాన్ని రెండు వేళ్ళతో బిగబట్టి నడిచేవాణ్ణి. దాంతో అడుగులీసి, అడుగు వెయ్యడం దుర్భరమయ్యేది.

ఎరిగిన వాళ్ళు ఎవరైనా కనిపించి "కాలికేమైంది" అని అడిగేవారు." అబ్బే ఏమీ కాలేదు. యిప్పటి దాకా హోటల్లో కూర్చుని వచ్చాను కదా, తిమ్మెరెక్కినట్టుంది" అని చెప్పి చిరునవ్వుతో నా తెగిన చెప్పుల్ని బయటపడకుండా దాచేవాణ్ణి.

నా బాధ చూడలేనట్లుగా, ఆకాశం కన్నీళ్ళు పెట్టుకున్నట్లు భోరున ఏడ్చేది. వర్షాన్నించి నా చుట్టు ప్రక్కల ఉన్న వాళ్ళంతా తప్పించుకుని అటూ ఇటూ పరిగెట్టేవాళ్ళు, దుకాణాల చూరునో, బస్ షెల్టర్‌లనో ఆశ్రయించేవారు. ఎటొచ్చీ తెగిన చెప్పులు వేసుకుని నేనే ఎటూ పరిగెట్టలేక వర్షంలో చిక్కుకు పోయేవాణ్ణి.

త్వరగా నడిచి ఏ గూడో చేరాలని ప్రయత్నించినప్పుడు కాళ్ళకి చెప్ప అడ్డంపడి బొక్కబోర్లా పడిబోయి చాలాసార్లు నిలదొక్కుకున్నాను. అలాగ వర్షంలో తడవడం వలన జలుబుచేసి, జ్వరం వచ్చేది. అసలే సిటీ బ్రతుకు, యీ బ్రతుకులో ఎలర్జీ లేకుండ ఎవరైనా బ్రతుకుతున్నారంటే వాళ్ళు ఏసీలో పుట్టి, ఎసిలో పెరిగి, ఏసిలో తిరిగి, ఎసిలో పడుకునే వాళ్ళయి వుంటారు. యిలాంటి సుఖాన్ని ఎరగని నేను వర్షంలో తడవడం వలన జ్వరంతో, ఎలర్జీతో మంచం పట్టేవాణ్ణి.

చెప్పులు కుట్టించుకోవడానికి, కొత్తచెప్పులు కొనుక్కోవడానికి ఎవర్నైనా అప్ప అడగాలంటే నామోషీగా ఉండేది. పై పెచ్చు చెప్పులకి గతిలేనివాడు ఆ ప్పెలా తీరుస్తాడని అనుమానించి, అప్పివ్వకపోగా,

## శ్రుతికి జోహార్! ఋషికి జోహార్!!



యువతలో మానవత గనుమని
నవతలో మానవత గనుమని
మానవతలో మహిమ గనుమని
మహితునిగ నీ భువిని మనుమని
తెలియజెప్పిన శ్రుతికి జోహార్!
తెలిసిచెప్పిన ఋషికి జోహార్!!
తల్లి దైవము తండ్రి దైవము
పొల్లుమాటలుగావు నిజమని
చెల్లని దెగతమన్న నీవాక
చిల్లిగవ్వకు దూరబోవని
తెలియజెప్పిన శ్రుతికి జోహార్!
తెలిసిచెప్పిన ఋషికి జోహార్!!
గతమె నిను ప్రభవించినది నీ–
మతిని దలపక వెతలె నీకని
గతము నందలి దివ్యమతి నీ–
కొసగు జ్ఞానము మేలు గనుమని
తెలియజెప్పిన శ్రుతికి జోహార్!
తెలిసిచెప్పిన ఋషికి జోహార్!!
దేశమంటే మట్టికాదని
దేశమన మానవులె కారని
దేశ సంస్కృతి దేశమౌనని
తెలియుమిది సత్యమ్ముగనుమని
తెలియజెప్పిన శ్రుతికి జోహార్!
తెలిసిచెప్పిన ఋషికి జోహార్!!
నరుడుగా జన్మించితివి, వా–
నరుని చేష్టలు చేయవలదని
నరుడుకాగా నరసభుండిట
పృథ్వియౌ బృందావనమ్మని
తెలియజెప్పిన శ్రుతికి జోహార్
తెలిసిచెప్పిన ఋషికి జోహార్!!

–మల్లాది రామచంద్రశాస్త్రి

యింతకు ముందు అప్పేదైనా యిచ్చి వుంటే అణా పైసల్తో అది తీర్చమని పీకలమీద కూర్చుంటారేమోనని భయం వేసేది.

ప్రిస్టేజికీ, చెప్పులకి విడదీయరాని సంబంధం ఉంది. అందుచేత ఎంత పీలికలైనా, ఎంత అరిగిపోయినా కొత్త చెప్పులు కొనలేక, పాత చెప్పుల్ని ఒదలలేక వాటిని కాలివేళ్ళతో పట్టుకొని పళ్ళ బిగువున నడుస్తుండేవాణ్ణి. అలా నడుస్తు... వలన కాళ్ళేకాక వేళ్ళు కూడా నొప్పి పెట్టేవి.

నా కుడి అరికాల్లో ఒక ఎర్రటి పుట్టుమచ్చ ఉండేది. అది చూసి మా అమ్మ తెగమురిసిపోయేది. నా బిడ్డ అదృష్టవంతుడు. వాడి కుడి అరికాల్లో గులాబి రంగులో యింత పుట్టుమచ్చ ఉందమ్మా, కూలిన గోడలు కూలినట్లు ఉంటాయా ఉండవు. ఎప్పటికైనా అవి లేచి నిల్చుంటాయి. నా కొడుకు ఎప్పటికైనా గొప్పవాడు అవుతాడు' ' అని యిరుగూ, పొరుగూలకి చెప్పకుని మురిసిపోయేది. అప్పుడు ఆమె కళ్ళల్లో ఉబికిన కన్నీటిలో మహా సౌధాల్ని నిర్మించుకొనేది. ఆశల నావని ఆసరా చేసుకొని కష్టాల కడలిని దాటాలని చూసేది.

యింట్లో బియ్యం నిండుకొన్న రోజున "అమ్మా! ఆకలి" అంటే, "చూడు న్నాన్నా! గాంధీగార్కి చేతులు మోకాళ్ళ దాకా వచ్చేదట, ఆయన మంచి అదృష్టవంతుడు. అందుచేతే మనకి స్వతంత్ర్యం తేగలిగాడు. నీ చేతులు కూడా మోకాళ్ళ దాకా వస్తాయి. నువ్వే మా అదృష్టానివి చూడు నీ కుడి డొక్కలోనూ, అరికాల్లోనూ పుట్టుమచ్చలున్నాయి. యివి కూడా అదృష్టానికి చిహ్నాలు. ఎప్పటికైనా మన పంట పండక పోదు. నువ్వే మా అదృష్టానివి" అని దగ్గరికి తీసుకుని నుదుటి మీద ముద్దు పెట్టుకొనేది.

తెగిన చెప్పులు తొడుక్కుని నా అదృష్టాన్ని వెదుక్కుంటూ తిరుగుతున్నాను.

అదేమిటో కానీ నా కుడి అరికాలు కున్న పుట్టుమచ్చ క్రింద నా చెప్ప ఎందుకో తొందరగా అరిగిపోయి .చిల్లు పడేది. ఆ చిల్లులోంచి చిన్న చిన్న రాళ్ళు, యిసకా నా చెప్పలో చేరి పాదాలకి గుచ్చుకొనేవి. వాటిని ఒదిలించుకోవడానికి తరచూ నా కుడికాలు జాడిస్తూ ఉండాల్సి వచ్చేది.

అరికాలు క్రింద అరిగిపోయి రంధ్రం పడిన చెప్పని కప్పి వుచ్చడమే పుట్టుమచ్చ నాకు చేసిన మేలు. యిదే అదృష్టమైతే నాకు యిలాంటి అదృష్టం వద్దు వద్దు అని భగవంతుడ్ని వేడుకునేవాడ్ని.

ఎండకి తారురోడ్డు కరగడం వలన నా చెప్పలు నేల అతుక్కొనేవి. వాటిని బయటికి లాగే ప్రయత్నంలో అవి మళ్ళీ ఎక్కడో ఒక దగ్గర తెగిపోయేవి. అలా తెగిపోయిన చెప్పల్ని కాళ్ళకి తగిలించుకోలేక బంతిని తన్నినట్లుగా తంతూ వాటి వెనకే పరిగెట్టేవాణ్ణి. అలా చెయ్యడం వలన కాళ్ళు కాలేవి కావు. ఏదో సరదాకి ఆడుకుంటూ తిరుగుతున్నాననుకునే వాళ్ళంతా.

యిలా తెగిన చెప్పల్ని, తద్వారా నా పరువునీ జాగ్రత్తగా కాపాడుకుంటూండేవాణ్ణి. ఒక్కోసారి తెగిన చెప్పకు ఏ పిన్నీసో పెట్టుకోవాలని ప్రయత్నించేవాణ్ణి. ఒక పట్టాన పిన్నీసు దిగేది కాదు.

బ్రతికున్నప్పుడు ముల్లుకర్రని లక్ష్యపెట్టకుండా ఎదురుతిరిగిన ఎద్దు ఆత్మ చర్మంలో దూరి పోయిందేమోననిపించేది.

పశువులన్నీ- మొత్తం మానవజాతి మీద ఉన్న కసినీ, కక్షనీ నా మీద యీ చెప్పల రూపంలో తీర్చుకుంటున్నట్లు పిన్నీసు కాస్తా ఒంగిపోయి నా బొటన వేలుకో, చూపుడు వేలుకో, అరచేతికో గుచ్చుకునేది. అప్పటినించీ తెగిన చెప్ప నా కాలినే కాక, నా చేతిని కూడా బాధ పెట్టేది. యీ మహా సంగ్రామంలో ఓడిపోయిన భీష్ముడిలా అంపశయ్య మీద చావలేక బ్రతుకుతున్నట్లు ఆ చెప్పల్ని భరిస్తూ తిరుగుతుండేవాణ్ణి.

నిరంతరం ఎలాగైనా యీ చెప్పల్ని వదిల్చుకోవాలనీ, యీ దారిద్ర్యాన్నించి బయట పడాలనీ


SODA POWDER
SCOURING
TIGER BRAND
MFGD. BY :
MANIYAR INDUSTRIES
NAROL, GUJARAT
1 KG. NET WEIGHT SCOURING USE ONLY

DENSE
SCOURING POWDER
KONARK BRAND
MFGD. BY :
MANIYAR INDUSTRIES
AHMEDABAD
5 KG. NET WEIGHT (SCOURING USE ONLY)

టైగర్ కోణార్క్
బ్రాండ్‌ల షోడా పౌడర్
1 Kg – 5 kg – 50 kg.ల బ్యాగ్‌లలో దొరుకును
ప్రాతినిధ్యంలేని చోట్ల పట్టణాల వారీగా
డీలర్‌షిప్‌లు కోరబడుచున్నవి
CONTACT
JAIN TRADING CO.,
MARVADI TEMPLE STREET, VIJAYAWADA-1
Ph: 421101 - 424460
MANUFACTURED BY:
MANIYAR INDUSTRIES
AHMEDABAD



వధూవరుల సమాచార కేంద్రం
బ్రాహ్మణ - వైశ్య - కమ్మ - కాపు - వెలమ - యాదవ
గౌడ- రెడ్డి - పద్మశాలి - వడ్డీలు - క్షత్రియ -
కుమ్మరి - విశ్వబ్రాహ్మణ - నాయీబ్రాహ్మణ -
కులాంతర - ముస్లిమ్ - క్రిస్టియన్ అన్ని కులాల
వధూవరుల సమాచార కేంద్రం
★ ఇది కేవలం సేవా సంకల్పంతో స్థాపించిన సంస్థ ★
"గవర" కులస్తుల వారు సంప్రదించండి
వివరములకు
"వధూవరుల సమాచార కేంద్రం"
శ్రీరాఘవేంద్ర నిలయం: D.NO: 4-42-13;
టి. టి. డి. కల్యాణ మండపం రోడ్:
తాడేపల్లిగూడెం-534101
ప॥గో॥జిల్లా

మధన పడేవాణ్ణి.

ఎప్పుడో ఒకసారి కాస్తో కూస్తో డబ్బు చేసుకుని కొత్త చెప్పులు కొనుక్కున్నా అవి నీళ్ళలో తడిసి పోవడం వలనో, ఎండవేడికి అతుకు ఊడిపోవడం వలనో ఆరు నెల్లు తిరక్కుండా తెగిపోయేవి. అప్పుడు దారిద్ర్యం వెనుక తలుపుతట్టి నన్ను పలుకరించేది.

ప్లీడర్నైన తరువాత నా కష్టాలు తీరిపోతాయ నుకున్నాను. అలా జరక్కపోగా, అప్పుచేసి కొత్త బట్టలూ, కోటూ, గౌనూ విధిగా కుట్టించుకోవాల్సి వచ్చింది. పనిలోపనిగా మొదటిసారి ఒక బూట్ల జత కూడా కొనుక్కొన్నాను.

ఎందుచేతో కానీ బూట్లు కసిగా నా కాళ్ళని బత్తేసాయి. పైగా ఒకటి రెండు చోట్ల కాళ్ళకి పుళ్ళు పడ్డాయి. అయినా దర్జాగా ఉంటాయని బలవం తంగా వాటినే తొడుక్కొని కోర్టుకి వెళ్ళేవాణ్ణి. నేను నిల్చొని కేస్ ఆర్గ్యూ చేసేప్పుడు అవి మాటిమాటికీ నన్ను మరింత బాధ పెడుతూ తమ ఉనికిని తెలి పేవి. ఏ పొజిషన్లో నుల్చుంటే బాగుంటుందోనని అటూ ఇటూ కదుల్తూ ఉండాల్సి వచ్చేది.

దీంతో అవసరానికి మించి ఓవర్ యాక్షన్ చేస్తు న్నాననుకొని జడ్జీలు చికాకు పడేవాళ్ళు. "మిస్టర్ కిశోర్ వుయ్ విల్ టేకప్ దిస్ కేస్ టుమారో" అంటూ కేసుని వాయిదా వేసేవారు. కాదంటే నిర్దాక్షిణ్యంగా కొట్టేసే వారు. నన్ను ఆర్గ్యూచెయ్య నిస్తే నా డాన్స్ చూడాల్సి వస్తుందని భయపడేవారు.

ఒక జడ్జిగారు నేనేదో ఆయన్ని వెక్కిరిస్తున్నాన నుకొని, నన్ను తిట్టి, నా కేసు కొట్టేసి విసుగ్గా బెంచ్ దిగి వెళ్ళిపోయారు.

యిదే అవకాశంగా తీసుకొని నా మీద ఈర్ష్యా, ద్వేషాలున్న ప్లీడర్లు కొందరు నేను జడ్జీల్తో తగాదా పడ్డానని, నా కేసుల్లో నా ప్రత్యర్థులే నెగ్గుతారని ప్రచారం చేశారు. యీ ధాటికి పార్టీలు నాకు కేసులు యివ్వడం మానేశారు.

తిరిగి దారిద్ర్యం నా వెంట పడింది. అప్పుల వాళ్ళు వెంట పడ్డారు. బూట్లలోంచి చెప్పుల్లోకి దిగి పోయాను. కోటు చిరక్కుండా ఉండి పోయింది. గౌను మాత్రం చీకిపోయి చిరిగి పోయింది. అలా పీలికలైన గౌను వేసుకొనే కోర్టుకు వెళ్ళేవాణ్ణి.

కోర్టులో గౌనులు అమ్మే కుర్రవాడు నన్ను నీడలా అంటి పెట్టుకొని ఉండేవాడు.

ఎక్కడైనా నాకు పార్టీలు తగుల్తే అప్పటికప్పుడు బాకీ వసూలు చేసుకోవచ్చని అప్పుల వాళ్ళు కూడా నా వెంట కోర్టుకు వచ్చేవారు. వీళ్ళందరికీ భయ పడి బెదురుతూ తిరుగుతున్నందువల్ల నా నడకలో ఏదో తేడా వచ్చింది. అందుచే నా కుడికాలి చెప్పులు పేగులు బయట పడిన మృతకళేబరంగా కనిపించింది.

బొటనవేలు ఉంగటంలో దోప్పించి కాలు బాగా పైకెత్తి నడవసాగాను. దీంతో మోకాలు నొప్పి చేసింది. బొటనవేలుతో చెప్పని యీడ్చుకుంటూ నెమ్మదిగా ముందుకు కదిలాను. అలా కోర్టు కారిడార్లో నడుస్తుండగా చెప్ప తొడుక్కోవడానికి ఆధారంగా ఉన్న ఉంగటం కూడా తెగిపోయింది.

పూర్తిగా నీరుకారి పోయాను. యిక్కడ్నించి ఎలా కదలాలిరా భగవాన్ అని భగవంతుడ్ని ప్రార్థించాను. నన్నీ స్థితి నుంచి కాపాడ్డానికి భగవంతుడు రాలేదు. కాని పెళ్ళికాని ప్లీడరు కమలొచ్చింది. కోర్టుకే వన్నెతె చ్చిన అందాల కమలొచ్చింది. నా ఆశల అంచుల్లో దాక్కొని, నాకు రానున్న మంచి రోజుల్లో నా ప్రక్కనే ఉంటుందనుకొన్న కమలొచ్చింది.

నా కోరికకి కాళ్ళొచ్చి నడిచొచ్చింది. నన్ను చూసి అందంగా విలాసంగా నవ్వింది. తెగిన చెప్పని తొక్కేసి, చిర్నవ్వు నవ్వటానికి ప్రయత్నించాను. నా నవ్వు నాకే వికారంగా అనిపించింది. అసహ్యంగా అనిపించింది. చెప్పులు నమిలి తింటున్న వాడు అకస్మాత్తుగా వాటిని కక్కనూ లేక, మింగనూ లేక అవస్థపడుతూ నవ్వినట్లుగా ఉంది ఆ నవ్వు.

అయిపోయింది, నా తెగిన చెప్పులూ, నా దారి ద్ర్యమూ నాలోని వికారాన్ని బయట పడేసాయి అనిపించింది.

పరాయి వాడి బట్టలు నేను తొడుక్కున్నాన నిపించింది. నాది కాని కోటూ, గౌను నేను వేసుకున్నాననిపించింది. నాకు సరిపడని గుడ్డల్లో నేను దూరిపోయి కమలకేకాదు నాకు నేను కని పించకుండా పోయాను.

ఎవరైనా సరే చెప్పలెందుకు వేసుకొంటారు. పాదా లకి రక్షణగా ఉంటాయని కదా! మరలాంటప్పుడు నేను చెప్పలెందుకు తొడుక్కొన్నాను? కాదు... కాదు చెప్పల్నెందుకు యీడుస్తున్నాను? యీడుస్తున్నాన నడం కంటే మోస్తున్నానంటే బాగుంటుందేమో?

పరువుకోసం... ప్రతిష్ఠకోసం పదిమందిలో తల ఎత్తుకు తిరగడం కోసం... నాకు నేనే కనిపించ కుండా పోయినాక నాకెందుకీ పరువూ, ప్రతిష్ఠ? అనుకొని తెగిన చెప్పల్ని ఒదిలేశాను.

నా పరువూ, ప్రతిష్ఠా దిక్కులేకుండా పోయాయి. అందమైన కమల నా ఊహల్లో కరిగిపోయి తార్రోడ్డు మీద ప్రవహించింది.

బాకీ వసూలు చేసుకోవడానికి నా వెంటపడ్డ వాళ్ళూ, గౌన్లమ్మే కుర్రవాడూ నన్ను ఒదిలేశారు.

ఇప్పుడు ఎంతో హాయిగా, సుఖంగా ఉంది. రోడ్డు మీద వికృతంగా తెగిపడిఉన్న చెప్పలు నాకెన్నెన్నో కథలు చెబుతున్నాయి. ■

## ఎవరి పిచ్చి వారికి ఆనందం!



క్రీ.శ. 1891లో ఆల్వార్ మహారాజా వారు తమ దర్బారుకు శ్రీ వివేకానందులను ప్రత్యే కంగా ఆహ్వానించారు. ఘనంగా సన్మానించారు. ఆ తర్వాత శ్రీ వివేకానందులతో "స్వామీ! తమ రేమీ అనుకోనంటే నాకున్న చిన్న సందేహాన్ని మీముందు ప్రకటించాలని ఉంది. తమరు మహా విద్వాంసులు కదా! సులభంగా ఏ ఉద్యోగాన్నైనా సంపాదించి ఎంతో సంపాదించుకొనగల సత్తా ఉన్న వారు కదా! మరి ఇలా సన్యాసం పుచ్చుకొని అందరి వద్దా చేయి చాచడం దేనికి? దయచేసి చెప్పండి" అన్నారు రాజావారు.

వివేకానందులు వెంటనే "మీ ప్రశ్నకు సమాధానం చెప్పడానికి ముందు నాదొక చిన్న ప్రశ్న, గొప్ప పరిపాలనా దక్షత, ఆత్మాభిమానం ఉన్న మీరు స్వతంత్రంగా ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేబట్ట కుండా, ఆంగ్లేయుల ప్రాపకానికై వెంపర్లాడుతూ, వారితోపాటు వేటాడడంలో ప్రొద్దు పుచ్చుతున్నారే. ఎందుకు?" అని ప్రశ్నించారు. సభ యావత్తూ స్వామివారి ధైర్యానికి విస్తుపోయింది. రాజావారు నవ్వి "వేటాడడం నాకు అత్యంత ప్రీతిపాత్రమైన హాబీ" అన్నారు సమాధానంగా. తక్షణం వివేకానం దుల వారు కూడా నవ్వేస్తూ "నా విషయం కూడ సరిగ్గా అంతే. సర్వాన్నీ సన్యసించి నాకు తోచిన నాలుగు మంచిమాటలను నలుగురికీ చెబుతూ ఊరూరా తిరగడమే నాకు నచ్చిన నా హాబీ. ఎవరి పిచ్చి వారికి ఆనందం అంటే ఇదే కాబోలు" అని చెబుతూ ఉండగానే సభాసదులు నవ్వకుండా ఉండలేక పోయారు.

— శ్రీమతి గొల్లాపిన్ని (పాణ్యం) వసుంధరాదేవి